# Telugu Paper - I

**Time : $2\frac{1}{2}$ Hours ]** **PARTS – A & B** **[ Max. Marks : 50**

***Instructions :***

1. Answer the questions under **PART - A** on a separate answer book.
2. Write the answers to the questions under **PART - B** on the question paper itself.

**Time : 2 Hrs. ]** **PART - A** **[ Marks : 30**

**I.** ఈ క్రింది పద్యాలలో <u>ఒక దానికి</u> ప్రతిపదార్థం వ్రాయండి. 4

1. భువనైక ప్రభుడైన యింద్రునకు సంపూజ్యంబుగాఁజేయు ను
త్సవమే నర్శుడనే హరింపనన కుత్సాహంబుతోఁ బూజగొ
న్న విహీనాత్ముని మేము సైపమనుచున్ శక్రాజ్ఞ గోవర్ధనా
ద్రి వెసం ద్రొక్కుడునాఁగఁ జుట్టుకొని యుద్రేకించె జీమూతముల్.

2. ఎవరో మోక్షము నిచ్చువారలని మీకేలా వృథాభ్రాంతి మీ
వ్యవసాయంబ గడించిపెట్టవలె మీ వాల్లభ్యమున్; మీనమే
ష వివాదంబుల కాలమేగె సమరోత్సాహమ్మునం బేర్చి మీ
భవమున్ ధన్యముఁ జేసికొందు మిము నొంపన్ బుట్టి లేఁడెవ్వఁడున్.

**II.** ఈ క్రింది వానిలో <u>ఒక దానికి</u> భావాన్ని వ్రాయండి. 2

3. బిలము సొచ్చితిమేని నందెలుక చంపు
నిందయుండితిమేనిఁ దానేర్చు నగ్ని
యెలుకచే జచ్చుటకంటె నీ జ్వలనశిఖలఁ
గ్రాగి పుణ్యలోకంబులగాంతు మేము

4. అన్నమయములైన వన్ని జీవమ్ములు
కూడులేక జీవకోటి లేదు
కూడు తినెడికాడ కులభేదమేలకో !
కాళికాంబ! హంస! కాళికాంబ!

**III.** ఎ. ఈ క్రింది వానిలో <u>ఒక దానికి</u> అర్థ సందర్భం వ్రాయండి. 2

5. దైవకృతమున కిల నసాధ్యంబు గలదె.
6. వాళ్లకు వలలు వెయ్యటం చాతకాదు.

బి. ఈ క్రింది వానిలో <u>ఒక దానికి</u> అర్థ సందర్భం వ్రాయండి. 2

7. విధికృతము గడవనేరగఁ లావే.
8. ఎవరికి వారే యమునాతీరే.

**IV.** ఈ క్రింది వానిలో <u>ఒక</u> పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. 2

9. ఆకాశంబున నుండి ................ భ్రష్టసంపాతముల్.
10. కానుగు చెట్లనీడల ................ విభావిభవాభిరామమై.

**V.** ఈ క్రింది వానిలో <u>రెండింటికి</u> పది వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయండి. $2 \times 4 = 8$

11. మాతృహృదయం సారాంశం వివరించండి.
12. ప్రవరుడు హిమాలయ పర్వతాన్ని వర్ణించిన విధమును రాయండి.
13. గీతాంజలి కవిత ద్వారా కవి అందించిన సందేశమేమి?

**VI.** ఈ క్రింది ప్రశ్నలలో <u>రెండింటికి</u> పది వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయండి. $2 \times 4 = 8$

14. వింకిల్ మరణానికి నవీననాగరికత ఎలా కారణమైనది?
15. కృష్ణతులాభార నాటక ప్రదర్శనలో స్థానం నరసింహారావు చూపిన సమయస్ఫూర్తి ఎట్టిది ?
16. అంబేద్కర్ పుస్తక సేకరణ పఠనాభిలాషను గురించి తెలుపండి.

**VII.** ఈ క్రింది ప్రక్రియలలో <u>ఒకదానిని</u> గురించి తెల్పండి. 2

17. ప్రబంధం
18. పీఠిక

www.eenadupratibha.net

Time : $\frac{1}{2}$ Hour ] **PART - B** [Max. Marks : 20

I. ఈ క్రింది పద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గురించి తెల్పండి. 1

1. మాతృవేదన 2. గీతాంజలి

II. ఈ క్రింది గద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గురించి తెల్పండి. 1

3. అంపకాలు 4. వదరుబోతు

III. ఈ క్రింది పద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం తెల్పండి. 1

5. జడివాన 6. తామసి

IV. ఈ క్రింది గద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం తెల్పండి. 1

7. బొండుమల్లెలు 8. నా విషయం

V. ఈ క్రింది పాత్రలలో ఒకదాని స్వభావం తెలపండి. 1

9. చిట్టి 10. సంగం లక్ష్మీబాయి తండ్రి

VI. ఈ క్రింది వానిలో ఒకదానికి పర్యాయపదాలను వ్రాయండి. 1

11. జలధి 12. శంభుడు

VII. ఈ క్రింది వానిలో ఒకదానికి వ్యుత్పత్త్యర్థం వ్రాయండి. 1

13. హుతభుక్కు 14. కూలంకష

VIII. ఈ క్రింది వానిలో ఒకదానికి అర్థం వ్రాయండి. 1

15. కరేణువు 16. వాతూలము

IX. ఈ క్రింది వానిలో ఒకదానికి నానార్థాలు వ్రాయండి. 1

17. కరము 18. వర్షము

X. ఈ క్రింది వానిలో ఒక విగ్రహవాక్యాన్ని సమాసంగా కూర్చండి. 1

19. భయములేని 20. ఘోరమైన వనము

XI. ఈ క్రింది వానిలో ఒక సమాసానికి ఉదాహరణ వ్రాయండి. 1

21. ద్వంద్వ సమాసము

22. చతుర్థీ తత్పురుషము

XII. ఈ క్రింది వానిలో ఒకదానికి సంధి విడదీసి వ్రాయండి. 1

23. చతురోక్తులు

24. ముందడుగు

XIII. ఈ క్రింది వానిలో ఒకదానికి సంధికార్యం వ్రాయండి. 1

25. ప్రత్యక్షము

26. రూపెత్తి

XIV. ఈ క్రింది వానిలో ఒకదానికి వికృతి రూపం వ్రాయండి. 1

27. పశువు

28. పుస్తకము

XV. ఈ క్రింది వానిలో ఒకదానికి ప్రకృతి రూపం వ్రాయండి. 1

29. దమ్మము

30. అమ్మ

XVI. ఈ క్రింది పద్యపాదానికి గురులఘువులు గుర్తించి గణ విభజన చేయండి. 1

31. అన్నువులేదు కుట్రలకు నక్కఱలేదు కటారులీటెలున్

XVII. ఈ క్రింది వానిలో ఒక పద్యానికి లక్షణం వ్రాయండి. 2

32. చంపకమాల

33. తేటగీతి

XVIII. ఈ క్రింది పద్యపాదములో గల అలంకారాన్ని గుర్తించండి. 1

34. వర్షధారవోలె వచ్చు చీకట్లలో మట్టిదివ్వె నిలుచు మాటకల్ల

XIX. ఈ క్రింది వానిలో ఒక అలంకారానికి లక్షణం వ్రాయండి. 1

35. రూపకము

36. అర్థాంతరన్యాస అలంకారం

www.eenadupratibha.net